రైస్తా మసీదు వద్ద నిర్వహించిన సభకు హాజరైన మైనార్టీలు, అభివాదం చేస్తున్న మన్నె

కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలు, నీటి సమస్యలు

- ఇంటింటి ప్రచారంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతున్న శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 6 : కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంట్ కోతలు, తాగునీటి సమస్యలతో ప్రజలు కష్టాలు పడుతున్నారని మాజీ మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం రాత్రి మహబూబ్‌నగర్‌లోని వీరభద్రకాలనీ, వీరన్నపేట, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే విధంగా రైస్తామసీదు వద్ద ఎంపీ మన్నెతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేల ప్రజలు ఆగం కావద్దని, ఆలోచించి ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. ఇప్పటికే మోసపోయి గోసపడుతున్నామంటూ ప్రజలు తమ ఆవేదన తెలియజేశారని అన్నారు. వృద్ధుకు పింఛన్ ఇవ్వలేదని, మహిళలకు రూ.2,500, రైతుబంధు, రుణమాఫీ చేయలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రజలు తెలుపుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపాల్‌యాదవ్, శివరాజ్, మల్లేశం, భాస్కర్ ఉన్నారు.

త్వరలో కాంగ్రెస్ దుకాణం బంద్

- ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి

మాట్లాడుతున్న ఉత్తరాఖండ్ సీఎం

మహబూబ్‌నగర అర్బన్, మే 6: తెలంగాణలో కాంగ్రెస్ దుకాణం త్వరలో మూతపడుతుందని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి జోష్యం చెప్పారు. ఉచిత హామీలతో ప్రజలను నట్టేట ముంచిందని దుయ్యబట్టారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మేధావుల సభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మోదీ నాయకత్వం ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టబోతున్నామని అన్నారు. మహబూబ్‌నగర్‌లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి డీకే అరుణకు ఓటు వేసి గెలిపించి మోదీకి బహుమతిగా అందించాలన్నారు.

కాంగ్రెసోళ్లు చిల్లరగాళ్లు

మహబూబ్‌నగర్ అర్బన్, మే 6: అరుణమ్మది కల్తీ రక్తమా.. కల్తీ రక్తం అంటే ఏంటో కాంగ్రెస్ చిల్లరగాళ్లు సమాధానం చెప్పాలని, మిస్టర్ రేవంత్‌రెడ్డి ఇదేనా మీ అభ్యర్థికి నేర్పించిన సంస్కారమని, కల్వకుర్తిలో చెల్లని రూపాయి ఇక్కడ చెల్లుతుందా.. అంటూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డిని ఉద్దేశించి బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ఆరోపించారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ వ్యక్తి గత దూషణపై స్పందిస్తూ ఆమె ఎమోషనల్‌గా మాట్లాడారు. రేవంత్‌రెడ్డి జిల్లాకు ఏడు సార్లు వచ్చి ఇచ్చిన హామీలు, చేసిన అభివృద్ధి చెప్పకుండా తనను నోటికివచ్చి నట్లు తిడతారా అంటూ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జీవో 46రద్దు, 40వేల పోలీస్, టీచర్ పోస్టులు భర్తీ ఏమైందని ప్రశ్నించారు. టెట్, డీఎస్సీ ఆఫ్‌లైన్ పరీక్ష నిర్వహిస్తామని, ఆన్‌లైన్‌లోకి మార్చి ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పాలమూరుకు ఏం చేశారో చెప్పకుండా ప్రశ్నించిన మహిళను ఇష్టానుసారంగా మాట్లాడి అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో పద్మజారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాండురం గారెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలిస్తే ప్రతి మహిళకు రూ.11వేలు

- ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి



మాట్లాడుతున్న చల్లా, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ధన్వాడ/మరికల్ మే 6: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపిస్తే ప్రతి మహిళలకు ఏడాదికి రూ.11వేలు ఇస్తామని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కిష్టాపూర్, కొండాపూర్ గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, గతంలో రాష్ట్రంలో ఆధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు ఏమీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చి న ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్‌రెడ్డి, వినోద్‌కుమార్, శివకుమార్, నరహరి, శేఖర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, సంజీవరెడ్డి, వెంకటయ్య, దామోదర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలి : వాకిటి శ్రీహరి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్, మే 6: పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. హర్ ఘావ్.. ఏక్ ఘంటే కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి, మల్లేపల్లి, కొల్లూర్, సంస్థాపూర్, అమీన్‌పూ ర్, పగిడిమర్రి గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తేనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో జీవో 69 ద్వారా మండలంలోని వేలాది ఎకరాలకు శాశ్వతంగా సాగు నీటి సౌకర్యం ఏర్పడబోతుందన్నారు. సంస్థాపూర్ క్రాస్ రోడ్డు నుండి ఇడ్లూరు శంకరలింగేశ్వర స్వామి గుడి వరకు బీటీ రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణారెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు సూర్యప్రకాశ్‌రెడ్డి, మణెమ్మ, మాజీ విండో చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు యజ్ఞేశ్వర్‌రెడ్డి, దుర్గం శ్రీనివాసులు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT AND SESSIONS JUDGE : R.R.DIST., AT L.B. NAGAR
O.S. No. 590 of 2023
Between:
Mr. Rathlavath Krishna & Anr. ...Plaintiffs
AND
Mr. Rathlavath Tulcha & Ors. ...Defendants
To,
Ms. Lali, D/o. Late Rathlavath Dakia, Aged about 57 Years, Occ: Housewife, R/o. Chinna Revali Village, Pedda Baai Tanda, Balnagar Mandal, Mahbubnagar District-509408. ...Defendant No.26
Whereas the Plaintiffs has made the above entitled suit being filed vide O.S. No. 590 of 2023 against the Defendants to this Court, you are hereby directed to appear in this Court in person or by a pleader on the 14th day of June, 2024 at 10.30 a.m., failing which the application will be heard and decided exparte.
//By order of the Court//
Sd/- AHMED EHTESHAM KAWKAB, M.B.A., LL.M
Advocate
C/o. BRAINSTROM LEGAL ADVOCATES
A1, Banjara Saman, # 8-2-701/2/2, Rd.No.12, Banjara Hills, Hyderabad-500034
Contact No.+91-9949452405,
E-mail: kawkab1adv@gmail.com

కాంగ్రెస్‌ను నమ్మితే గోస తప్పదు

మహ్మదాబాద్, మే 6: ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో నమ్మితే గోస తప్పదని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిపి ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టారు. సాధ్యం కాని హామీలు ఇస్తూ కాంగ్రెస్ నాయకులు ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం గులాబీ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్‌రెడ్డి, రాజేశ్వ ర్, అశోకరెడ్డి, రాజుగౌడ్, సాబే ర్, కేశవు లు, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీపై నమ్మకం పోయింది

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- ఎంపీ అభ్యర్థి మన్నెకు మద్దతుగా వివిధ మండలాల్లో జోరుగా ప్రచారం



ఫర్దీపూర్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), మే 6 : కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయిందని, ఈ రెండు జాతీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం చిన్నచింతకుంట మండలం బండర్‌పల్లి, ఫర్దీపూర్, నెల్లికొండి గ్రామాల్లో బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నారని, ఇప్పుడు ఆ హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా పదేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుందని, రాష్ట్రానికి రావాల్సిన నిధులు కూడా విడుదల చేయలేదని అలాంటి పార్టీతో తెలంగాణకు ఉపయోగం లేదని, అందుకే కాంగ్రెస్, బీజేపీలను ఓడిండి బీఆర్ఎస్ అభ్యర్థి మన్నెను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేశ్వరితోపాటు మండల నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెబుదాం : చిట్టెం

ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

కృష్ణ, మే 6 : బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఓటర్లను కోరారు. సోమవారం మండల కేంద్రంతో పాటు గుడెబల్లూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలు అమలుచేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పథకాలు అమలుకావడం లేదన్నారు. ప్రజా సంక్షేమం కోసం కారుగుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలోమండల నాయకులు శివరాజ్‌పాటీల్, మోనేశ్, అమరేశ్, శంకర్ నాయక్, సంతోశ్, సురేశ్, శివప్ప, వెంకటేశ్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత కాంగ్రెస్‌ను నమ్మొద్దు

మక్తల్ టౌన్, మే 6 : రాష్ట్ర ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చి మోసం చేసినకాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని, అభివృద్ధికి బాటలు వేసిన బీఆర్ఎస్‌ను బలపరుద్దామని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గులాబీ పార్టీ అభ్యర్థి ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మరోసారి విజయాన్ని అందించాలని ఓటర్లను కోరారు. అదేవిధంగా గుడిగండ్లలో బీరప్పస్వామి బండారు ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కురుమయాదవులపై బండారు వేశారు. కార్యక్రమంలో మద్దూర్ మాజీ జెడ్పీటీసీ సలీం, ఎంపీటీసీ ఆశిరెడ్డి, మక్తల్ బీఆర్ఎస్ నాయకులు మారు తిగౌడ్, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన్నెని ఎంపీగా గెలిపించండి

భూత్పూర్, మే 6 : మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానం నుంచి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని ఎంపీగా మరోసారి గెలిపించాలని భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని కరివెనలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ మరోసారి మోసం చేసేందుకు యత్నిస్తున్నదని వారి కుట్రలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌకుంట్లలో ఇంటింటి ప్రచారం

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మే 6 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బలపరిచిన పాలమూరు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా కౌకుంట్లతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటును అభ్యర్థించారు.

కేసీఆర్‌తోనే సంక్షేమ పథకాలు

పాలమూరు, మే 6: మహబూబ్‌నగర్ రూరల్ మండలం జైనలీపూర్, ఫతేపూర్‌లో సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి అధిక మేజార్టీతో గెలిపిద్దామని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, రవీందర్‌రెడ్డి, మండలాల మాజీ సర్పంచులు, మండల నాయకులు, గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.

హన్వాడ మండలంలో..

హన్వాడ, మే 6: కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం మండలంలోని వేపూర్, లింగన్నపల్లి, రామన్నపల్లి, అయోధ్యనగర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బాల్‌రాజ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణకర్‌గౌడ్, ఎంపీటీసీ వడ్లశేఖర్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ కృష్ణయ్యగౌడ్ నాయకులు కొండ లక్ష్మయ్య, బాలయ్య, జంబులయ్య, నరేందర్, శ్రీనివాసులు, చెన్నయ్య, హరిచందర్, రమణారెడ్డి, బసిరెడ్డి, ఖాజాగౌడ్, అనంద్, మో హన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల ఇంటింటి ప్రచారం

నారాయణపేటరూరల్, మే 6: పేట మండల పరిధిలోని సింగారం, అప్పిరెడ్డిపల్లి, అప్పక్‌పల్లి, జిలాల్‌పూర్, కొల్లంపల్లి, జాజాపూర్‌తో పాటు తదితర గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు హన్మంతు, బంగి బస్వరాజ్, భరత్, మొగులప్ప, మహేశ్‌గౌడ్, షమీర్, బాలప్ప, సదానంద్, ఆరిఫ్, వెంకటప్ప, అలీశేర్, జావిద్ పాల్గొన్నారు.

రేవంత్ మాటలు నమ్మి మోసపోయాం..

జడ్చర్లటౌన్, మే 6 : రేవంత్‌రెడ్డి మాటలను నమ్మి మోసపోయినం, మళ్లీ కాంగ్రెస్‌కు ఓటు వెయ్యం.. బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటామని ఉపాధి హామీ కూలీలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా సోమవారం జడ్చర్ల మండలంలోని పోలేపల్లి, కిష్టారం, ఖానాపూర్ గ్రామాల్లో గులాబీ శ్రేణులతో కలిసి జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలను కలిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సుదర్శన్‌గౌడ్, ఇంతియాజ్, శంకర్ నాయక్, గిరియాదవ్, నర్సింలు, రవిగౌడ్, అశోక్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే జడ్చర్ల మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు సోమవారం విస్తృతంగా ప్రచారం చేశారు.

రాజాపూర్ మండలంలో..

రాజాపూర్, మే 6: రైతులను కండ్లలో పెట్టుకున్న కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి రైతులందరూ సంపూర్ణ మద్దతు ఇచ్చి అండగా ఉండాలని వైస్ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, యూత్‌వింగ్ మండల అధ్యక్షుడు వెంకటేశ్ అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఈద్గాన్‌పల్లి, గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు బచ్చి రెడ్డి,మాజీ ఎంపీపీ నర్సింహులు, రమేశ్‌నాయక్, ఆనంద్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, శేఖర్, శ్రీనివాస్, యాదగిరి, విజయ్, ఫయాజ్, నర్సింహులు పాల్గొన్నారు.

ఎంపీ మన్నె సతీమణి ప్రచారం

నవాబ్‌పేట, మే 6: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా పల్లెలన్నీ కదులుతున్నాయి. సోమవారం మండలంలోని గ్రామాల్లో గులాబీ శేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించాయి. నవాబ్‌పేట, యన్మన్‌గండ్ల, ఇప్పటూర్, కూచూర్, కారుకొండ, చెన్నారెడ్డిపల్లి, లోకిరేవు, జంగమయ్యపల్లి, రాంసింగ్ తండా, దొడ్డిపల్లి గ్రామాల్లో నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఎంపీ సతీమణి గీతారెడ్డి రుద్రారం, అమ్మాపూర్, కొల్లూరు గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నర్సిములు, మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ఎంపీ సతీమణి గీతారెడ్డి

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

దామరగిద్ద, మే 6: మండల కేంద్రంతో పాటు ముస్తాపేట, బాపన్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజలకు అందించిన పథకాలు, రైతుబంధు, గొర్రెలు, రుణమాఫీ తదితర పథకాల గురించి వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ముస్తాపేట భీంసేన్, బాపన్‌పల్లిలో మాజీ సర్పంచ్ తిప్పణ్ణ, సంజీవరెడ్డి, శివరాజ్ ఉన్నారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, మే 6: ఎన్నికలు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించడం చాలా ముఖ్యమని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. సోమవారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పీవో, సహాయ ఏపీవో, ఓపీవోలకు ఎన్నికలు, ఈవీఎంల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజున హ్యాండ్ బుక్ చదువుకోవాలని, మాక్ పోల్ నిర్వహించాలన్నారు. ఈవీఎంల నిర్వహణ, వివిధ రకాల ఫారాలు నింపడంలో ఏవైనా అనుమానాలు కలిగితే మాస్టర్ ట్రైనర్‌ల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విధుల పట్ల కఠినంగా ఉండాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సెక్టోరియల్ అధికారులకు తెలిపి సహాయం పొందాలన్నారు. ఈనెల 13న ఉదయం 7 నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ ఉంటుందన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ జరిగే విధానాన్ని తనిఖీ చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, అశోక్‌కుమార్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లపై రాద్ధాంతం చేస్తున్న కాంగ్రెస్

సమావేశంలో మాట్లాడుతున్న బీఎల్ సంతోష్

నారాయణపేట టౌన్, మే 6 : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలుపుకోలేక, ప్రస్తుత ఎన్నికల్లో ప్రజల దృష్టి మరల్చేందుకు రిజర్వేషన్లపై రాద్ధాంతం చేస్తుందని బీజేపీ జాతీయ వ్యవహారాల ఇన్‌చార్జీ, జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్ సంతో ష్ అన్నారు. సోమవారం పట్టణంలో జిల్లా స్థాయి బూత్ అధ్యక్షుడు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ఆరోపణలు కార్యకర్తలు దీటుగా తిప్పికొట్టాలన్నారు. రాష్ట్రంలో బీజేపీకి మంచి వాతావరణం ఉందని, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి రాష్ట్రంలో అత్యధిక ఎంపీ సీట్లు గెలిచేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ, రతంగపాండురెడ్డి, ప్రదీప్‌కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రచారం వేగవంతం చేయాలి

మాట్లాడుతున్న అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి

కోస్గి, మే 6 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేయాలని కొడంగల్ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ స్పోర్ట్స్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం కోస్గి పట్టణంలో 16వార్డుల ఇన్‌చార్జీలతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ప్రతి వార్డులో ఉన్న కార్యకర్తలు ఉదయం వార్డులో ప్రచారం ముమ్మరం చేయలన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసి పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ శాసం రామకృష్ణ, కౌన్సిలర్లు జనార్దన్‌రెడ్డి, బందెప్ప. వెంకట్ నర్సింలు, అనంతయ్య, నిలప్ప, వెంకటేశ్ పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

నారాయణపేట, మే 6: పట్టణంలో సోమవారం పోలీసులు చేపట్టిన వాహనాల తనిఖీలో 16.560 లీటర్ల మద్యం పట్టుకున్నారు. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు.. కోటకొండ గ్రామానికి చెందిన లక్ష్మీకాంత్ గౌడ్ అక్రమంగా మద్యం తరలిస్తుండగా వాహనాల తనిఖీలో పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మద్యం విలువ రూ. 18, 216 ఉటుందని ఎస్సై తెలిపారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు : యెన్నం

పాలమూరు, మే 6 : ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచార